క్లుప్తంగా

అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాల నివారణ



అగ్నిమాపక కేంద్ర కార్యాలయంలో వారోత్సవాలను ప్రారంభిస్తున్న దృశ్యం

ఆకివీడు: నిరంతరం అప్రమత్తతో పనిచేసినప్పుడే అగ్ని ప్రమాదాల్ని నివారించవచ్చునని ప్రముఖ పిల్లల వైద్యులు డాక్టర్ కలిదిండి మహేష్ వర్మ చెప్పారు. స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యుత్, గ్యాస్, పొయ్యిలు, కాల్చిపారేసిన సిగరెట్లు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఫ్యాక్టరీల్లో జరిగే ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని చెప్పారు. అగ్నిమాపక అధికారి వై.నాగేశ్వరరావు మాట్లాడుతూ శుక్రవారం నుంచి 20 వరకూ వారోత్సవాలు జరుగుతాయని చెప్పారు. అగ్నిప్రమాదాలపై ప్రజలకు, విద్యార్థులకు, పరిశ్రమదారులకు, గ్యాస్ కంపెనీల ప్రతినిధులకు అవగాహన కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది, గ్యాస్‌డెలివరీ బాయ్‌లు, మహిళలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న అంబేడ్కర్ సూక్ష్మ ముఖచిత్రం



మోషేనురాజుకు బంగారు సూక్ష్మ అంబేడ్కర్ ముఖచిత్రాన్ని అందిస్తున్న నాగలీలాధర్ (ఇన్‌సెట్) అంబేడ్కర్ సూక్ష్మ ముఖచిత్రం



సాక్షి, భీమవరం: బంగారంతో తయారుచేసి సూక్ష్మ అంబేడ్కర్ బొమ్మను పట్టణానికి చెందిన గొల్తి నాగలీలాధర్ రూపొందించాడు. శుక్రవారం ఆ బొమ్మను శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజుకు అందించారు. ఒకటో తరగతి చదువుతున్న ఆరేళ్ల నాగలీలాధర్ తండ్రి ఈశ్వరరావు ప్రోత్సాహంతో ఎంతో చక్కగా తయారుచేసిన అంబేడ్కర్ బంగారు ముఖచిత్రాన్ని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మోషేనురాజుకు అందించాడు. దీనికి ముగ్ధుడైన మోషేనురాజు బాలుడ్ని అభినందించారు.

ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడి మృతి



తిరుపతిరావు(ఫైల్)

ఉండి: ఉండి పార్వతీ సమేత చెన్నమల్లేశ్వర స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుడు రామాని తిరుపతిరావు(94) శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. ట్రస్టుబోర్డు సభ్యుడిగా, హోమియోపతి ఆర్ఎంపీ వైద్యుడిగా ఆయన విశేష సేవలు అందించారు. ఆయన మృతిపై పలువురు ప్రముఖులు సంతాపాన్ని తెలిపారు.

వైభవంగా బ్రహ్మోత్సవాల ప్రారంభం



వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి 12వ వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాంప్రదాయబద్ధంగా ప్రారంభమైయ్యాయి. ఆలయ అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 గంటలకు జనపాటి మధుసూదన్‌రావు, సుగుణ దంపతులతో స్వామివారిని, అమ్మవారిని పెండ్లి కుమారుడు, పెండ్లి కుమార్తె చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షులు కంతేటి వెంకట్రాజు మాట్లాడుతూ శనివారం సాయంత్రం 6.30 నిమిషాలకు స్వామివారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 18న స్వామివారి రథోత్సవం, 21న అన్న సమారాధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కల్యాణ మండపానికి రూ.25 వేలు విరాళం

శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి మందిరంలోని స్వామి వారి కల్యాణ మండపానికి దాతలు విరాళాలు అందిస్తున్నారు. పట్టణానికి చెందిన వేగి నరసింహారావు, నాగమణి దంపతులు రూ.25 వేలు విరాళాన్ని శుక్రవారం ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాలవెంకటరత్నం, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, కడలి వెంకటేశ్వరరావు, సయ్యపురాజు సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి

శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు



చింతలకోటి గరువులో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు



భీమవరం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకల దృశ్యం



ఆరేడులో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

సాక్షి, భీమవరం: భారత రాజ్యాంగ నిర్మత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు అన్నారు. శుక్రవారం అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా భీమవరం పట్టణం గునుపూడిలోనని అంబేడ్కర్ కాంస్య విగ్రహానికి మోషేనురాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయం వద్ద అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ చిత్రపటానికి డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కాండ్రేగుల నర్సింహరావు, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, ఏఎస్ రాజు, కామన నాగేశ్వరరావు పాల్గొన్నారు. పట్టణంలోని 23వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ చిగురుపాటి రాజశేఖర్ పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భీమవరం పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ తోట భోగయ్య, గాదిరాజు సుబ్రహ్మణ్యంరాజు(తాతరాజు) చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలవెల్లి మంగ పెచ్చెట్టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో బీవీ రాజు పార్క్ వద్ద ,ఏపీ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అంబేడ్కర్ భవనం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు పాకా సత్యనారాయణ, భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఇంజేటి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు. పట్టణంలో అరసవల్లి ట్రస్ట్ కార్యాలయం వద్ద, గునుపూడి 11వ వార్డు, 13వ వార్డుల్లోను జయంతి వేడుకలు నిర్వహించారు. భీమవరం బార్ అసోసియేషన్ భవనంలో శు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ల వెంకట రమణరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో భీమవరం మూడవ అదనపు జిల్లా జడ్జి పి శ్రీసత్యాదేవి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు సీనియర్ సివిల్ జడ్జి బి అప్పలస్వామి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ పవన్‌కుమార్, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి డి.ధనరాజు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: అంబేడ్కర్ ఆశయ సాధకుడు, ఆయనకు నిజమైన వారసుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆరేడు, యండగండి, పాందువ్వ, కోలమూరు, ఎన్నార్పీ అగ్రహారం తదితర గ్రామాల్లో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆరేడులో గ్రామపార్టీ అధ్యక్షుడు ఆలమూరి కృష్ణ, గెడ్డం భాగ్యరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పీవీఎల్, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు,జడ్పీటీసీ రణస్తుల మహంకాళి ,చింతలపాటి రఘు, సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, నాయకులు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, నడింపల్లి సత్యవతి, నడింపల్లి రామకృష్ణంరాజు, గంధ్రాజు రాజేష్ వర్మ, జి.సుందర్‌కుమార్, యేడిద వెంకటేశ్వరరావు,వాసుపల్లి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. యండగండిలో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో, చెరుకువాడలో కొండవేటి సాంబశివరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.

ఆకివీడులో..

ఆకివీడు: దేశంలో వివిధ జాతులు, మతాలకు చెందిన ప్రజలు సమైక్యంగా జీవిస్తున్నారంటే అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం వల్లే సాధ్యమైందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని చినకాపవరం గ్రామంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు ఆర్థిక సహకారంతో నెలకొల్పిన అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మీ, నాతిరెడ్డి ఆదిలక్ష్మీ అన్నవరం పలువురు నాయకులు పాల్గొన్నారు. అలాగే ఆకివీడులో పట్టణంలోని ప్రధాన సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ మాజీ చైర్మన్ మోటుపల్లి గంగాధరరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని అన్నారు. కార్యక్రమంలో త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, అంబటి రమేష్, మెడవంకల రత్నకుమార్, హుస్సేన్ పాల్గొన్నారు. అలాగే పెదకాపవరం శివారు కుందుగుడెంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. కఠారి కేశవరావు, పాతపాటి సర్రాజు, కఠారి రాము పాల్గొన్నారు.

వీరవాసరంలో..

వీరవాసరం: అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అన్నారు. వీరవాసరం మండలం చింతలకోటి గరువులో నూతనంగా నిర్మించిన అంబేడ్కర్ విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గామల్లేశ్వరరావు, సర్పంచ్ దాసరి మహాలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం, నేతల జాన సుందరరాజు, గడ్డం భారతి, చికిలే మంగతాయారు, గడ్డం భాస్కరరావు, చిక్కాల రాజు, దాసరి మాణిక్యాలరావు పాల్గొన్నారు.

కాళ్లలో..

కాళ్ళ: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా యువత నడుచువాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, పాతపాటి శ్రీనివాసరాజు(వాసు) అన్నారు. కోపల్లె, పెదఅమిరం గ్రామాల్లో నిర్వహించిన పీవీఎల్ నర్సింహరాజు, శ్రీనివాసరాజు కార్యక్రమాల్లో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.అలాగే కాళ్ళ, ఏలూరుపాడు, సీసలి, బొండాడ, దొడ్డనపూడి తదితర గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, పెదఅమిరం గ్రామ పార్టీ అధ్యక్షుడు వేగేశ్న జయరామకృష్ణంరాజు, జవ్వాది సత్యనారాయణ, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆశయాలను అలవర్చుకున్నప్పుడే సమాజంలో మార్పు సాధ్యమవుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింహరాజు చెప్పారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శృంగవృక్షం రాయిపేటలో ఉపసర్పంచ్ కలిదిండి ఆనందరాజు వితరణతో ఏర్పుట చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని పీవీఎల్ ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో కలిదిండి కృష్ణంరాజు, చేకూరి నరేంద్రరాజు, హరివర్మ, సర్పంచ్‌లు జంగం సూరిబాబు, బొల్లా శ్రీనివాస్, గొట్టుముక్కల శివాజీరాజు, మాజీ సర్పంచ్‌లు చెల్లబోయిన పాపారావు, పెన్మెత్స శ్రీనివాసరాజు, బంగారమణబాబు, దుండి అశోక్‌బాబు పాల్గొన్నారు. వేండ్రలో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, చిలుకూరి నర్సింహరాజు ఆధ్వర్యంలో, మోగల్లు, కుముదవల్లి, పాలకోడేరు, కోరుకొల్లు,గరగపర్రు, గొల్లకోడేరు, పెన్నాడ, గ్రామాల్లో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమంలో ఏఐఎం మండల ఇంఛార్జి గుమ్మళ్ళ మోషే, చావల దావీదు, బలే చిట్టిబాబు, చిల్లా రత్నరాజు,గోడి భూషణం, బలే పెద్దులు పాల్గొన్నారు.

భీమవరం మండలంలో..

భీమవరం అర్బన్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు అన్నారు. భీమవరంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అంబేడ్కర్ జయంత్యుత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామచంద్ర ప్రభు, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు పాల్గొన్నారు. తాడేరులో నామన మహేష్, మాజీ సర్పంచ్ పెంటపాటి నానాజీ, ఆధ్వర్యంలో, కొమరాడలో సర్పంచ్ రాట్నాల రామకృష్ణస్వామి ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ పెంటయ్య, కార్యదర్శి పార్వతి పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఘనంగా అంబేడ్కర్ జయంతి



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ప్రజా రవాణా అధికారి ఎం.వీరయ్య చౌదరి

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లా ప్రజా రవాణా శాఖ(ఆర్టీసీ) ఆధ్వర్యంలో భీమవరం గ్యారేజీలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంత్యుత్సవాలను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజారవాణా అధికారి ఏ. వీరయ్య చౌదరి అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పర్సనల్ ఆఫీసర్ ఎల్. గీతావాణి ని, భీమవరం డిపో మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రవి కుమార్, కార్యదర్శి బి. స్మైల్స్ పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఉద్యోగుల ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల రాష్ట్ర నాయకులు ఎస్.కృష్ణమోహన్, మెప్మా సిబ్బంది, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.



భీమవరం ఎంపీపీ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు



గునుపూడిలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మోషేనురాజు



ఆకివీడులోని అంబేడ్కర్ జయంతిలో పాల్గొన్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి



శృంగవృక్షంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

జగన్ పాలనలోనే ప్రతి కుటుంబంలో ఆనందం



కోపల్లెలో లబ్ధిదారులకు బ్రోచర్స్ అందిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ళ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సంతోషంగా ఉన్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.కాళ్ల మండలం కోపల్లె గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం మూడోరోజు ఎంపీపీ పెన్మత్స శిరీషా విశ్వనాథరాజు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రజలకు సీఎం జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా మహిళల పేర వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు.కోప్పల్లె ప్రజల కోరిక మేరకు గ్రామంలో కల్యాణ మండప నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని అన్నారు.కల్యాణ మండప నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ నాయకులు స్థలం ఇచ్చేందుకు ముందుకురావడం అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, జిల్లా సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు కొలుకులూరి ధర్మరాజు, కోపల్లె, కలవపూడి సొసైటీ అధ్యక్షులు వేగేశ్న జయరామకృష్ణంరాజు, పెన్మత్స దుర్గాప్రసాదరాజు, గణేశ్న రాంబాబు, దంతులూరి కోటేశ్వరరాజు, కూచింపూడి లక్ష్మీపతిరాజు, తానంకి నాగరాజు,గోళ్ళ సత్యనారాయణ,సాగిరాజు హరివర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా జగనన్నే మా భవిష్యత్



వీరవాసరం మండలంలో జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

వీరవాసరం: 'జగనన్నే మా భవిష్యత్–మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం వేడుకగా నిర్వహించారు. గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో కోలాహలంగా వాడవాడలా కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిత్యం స్పందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ప్రజలంతా బాసగా నిలవాలన్నారు. వీరవాసరం, రాయికుదురు, కొణితివాడ, మడుగు పోలవరం, నేలపోగుల, బీజే పాలెం, తోలేరు, అండలూరు, నవుడూరు, మత్స్యపురి, పంజావేమవరం, అన్ని గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారు. జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, గూడూరి ఓంకారం, గొలగాని సత్యనారాయణ, గడ్డం భారతి, చికిలే మంగతాయారు. కురెళ్ల పద్మావతి, ఇళ్ల పూర్ణ బాల భారతి తదితరులు పాల్గొన్నారు.

పాలకోడేరులో..

పాలకోడేరు జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్.నర్సింరాజు చెప్పారు. మండలంలోని పెన్నాడ అగ్రహారంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగనన్న అన్ని వర్గాల వారికి అండదండగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, సర్పంచ్‌లు చిల్లా అనూష సత్యనారాయణ, గొట్టుముక్కల శివాజీరాజు, బొల్లా శ్రీనివాస్, చెల్లబోయిన పాపారావు, కలిదిండి కృష్ణంరాజు, సాగిరాజు హరివర్మ, పెన్మెత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, వైస్ ఎంపీపీ జేసీ ఎస్ మండల కన్వీనర్ పాల రాధాకృష్ణ పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

పాలకొల్లు సెంట్రల్: అగ్నిప్రమాదాల వల్ల ఎక్కువగా ఆస్తి నష్టం కొన్ని సందర్భాల్లో ప్రాణ నష్టం కూడా కలుగుతుంటుందని నరసాపురం సబ్ కలెక్టర్ ఎం సూర్యతేజ తెలిపారు. శుక్రవారం స్థానిక యడ్లబజారు సెంటర్ నందు అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను సబ్ కలెక్టర్ సూర్యతేజ ప్రారంభించారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

నరసాపురంలో

నరసాపురం: వేసవిలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉండటంతో అప్రమత్తంగా ఉండాలని నరసాపురం అగ్నిమాపకశాఖ అధికారి కె.రామ్మూర్తి సూచించారు. స్థానిక అగ్నిమాపకశాఖ కార్యాలయంలో అగ్ని ప్రమాదాల నివారణా వారోత్సవాలను శుక్రవారం ప్రారంభించారు.అనంతరం అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలు ఆవిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

సాక్షి, భీమవరం: భీమవరం టుటౌన్ పరిధిలోని గొల్లవానితిప్పరోడ్‌లో నూతనంగా 33 కెవి లైన్లు ఏర్పాటు చేస్తున్నందున శనివారం వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఇఇ పీర్ అహ్మద్‌ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు రామలక్ష్మీనగర్, ప్రకాష్‌నగర్ ఏరియాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

వామపక్షాల రాజకీయ ప్రచార భేరి సభ



భీమవరంలో కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రదర్శన చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: దేశంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ ఏర్పడుతుందని సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు కె.భీమారావు, బి.బలరామ్ అన్నారు. భీమవరం పట్టణంలోని ప్రకాశం చౌక్ సెంటర్‌లో శుక్రవారం సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో రాజకీయ ప్రచారభేరి సభ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బివాసుదేవరావు, సీపీఐ జిల్లా సమితి నాయకుడు చెల్లబోయిన రంగారావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా అంబేడ్కర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రకాశంచౌక్ సెంటర్ నుంచి అంబేడ్కర్ సెంటర్, ప్రకాశం చౌక్ మీదుగా తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.వైకుంతరావు, జె.సత్యనారాయణ, ఎం.సీతారాం ప్రసాద్, కె.వెంకట్రావు పాల్గొన్నారు.

ఆకివీడులో..

ఆకివీడు: మతోన్మాద, ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేకిగా పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపేదందుకు ప్రతీ ఒక్కరూ కలిసిరావాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు జేఎన్వీ. గోపాలన్ పిలుపునిచ్చారు. స్థానిక కార్మిక నగర్ నుంచి ప్రచార భేరి యాత్ర శుక్రవారం నిర్వహించారు. డోకల లక్ష్మీ, కె.తవిటినాయుడు, పెంకి అప్పారావు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: ప్రజాసంక్షేమాన్ని విస్మరించి బడా పెట్టుబడిదారులకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు విమర్శించారు.బీ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టన ప్రచారభేరీ వాల్‌పోస్టర్‌ను శుక్రవారం ఉండిలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంజిరాజు, సనపల శ్రీను, పతివాడ గణపతి, కె.రమేష్ పాల్గొన్నారు.

యనమదుర్రు డ్రెయిన్‌లో మృతదేహం లభ్యం

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో తోకతిప్ప గ్రామంలో ఈ నెల 12 తుంగా ఏసురాజు (49) యనమదుర్రు డ్రెయిన్‌పై తన స్నేహితునితో మాట్లాడుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి డ్రెయిన్‌లో పడిపోయాడు. ఆ రోజు డ్రెయిన్‌లో ఏసురాజు కోసం గాలించిన ప్రయోజనం లేకపోయింది. శుక్రవారం తోకతిప్ప రేవు ఏసురాజు మృతదేహం లభ్యమైంది. దీంతో ఆయన భార్య తుంగా లక్ష్మి ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ పి. మహేశ్వరరావు కేసు నమోదు చేశారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

యలమంచిలి: గంజాయి, నాటుసారా వంటి మత్తు పదార్థాలు తరలించడం, నిల్వ చేయడం, విక్రయించడం వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జాజుల విజయ్ నాగ ప్రసాద్ హెచ్చరించారు. బాడవ గ్రామంలోని శివాలయం సెంటర్‌లో శుక్రవారం ఆయన ఇటుక బట్టీల యజమానులు, కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఇటుక బట్టీలలో బీహార్, పశ్చిమ బంగ్లా కార్మికులు అధికంగా పనిచేయడం, ఆ రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి తరచుగా గంజాయి రవాణా అవుతుండడంతో కార్మికులకు అవగాహన కల్పించారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ

పెనుగొండ: భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా పెనుగొండ పంచాయతీ సిబ్బందికి సీఐ జీవీవీ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతిలు దుస్తులు పంపిణీ చేశారు. ప్రతీ ఏటా యాదాల ఇమ్మానుయేలు, చంద్రకాంతమ్ముల జ్ఞాపకార్థం మాజీ సర్పంచ్ యాదాల ఆశాజ్యోతి, రవిచంద్ర దంపతులు దుస్తులు పంపిణీలో భాగంగా శుక్రవారం సిబ్బందికి అందించారు. గ్రంధి లక్ష్మీనారాయణ, మండా ప్రసాద్, బందారు కృష్ణ పాల్గొన్నారు.